సంపుటి :02 సంచిక :304 పేజీలు :06
వెల ₹5
# అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
బుధవారం 11, ఫిబ్రవరి 2026

## నకిలీ కేటుగాళ్లపై దాడులు

- గోల్డ్ మెడల్ వైర్ల పేరిట నకిలీ దందా
- రూ.3.59 లక్షల విలువైన నకిలీ వైర్లు సీజ్



02



## భక్తులకు ఆర్టీసీ శివరాత్రి కానుక..

43 శైవక్షేత్రాలకు 2,243 ప్రత్యేక బస్సులు

05



రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పర్వం ముగిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 మున్సిపాలిటీలతో పాటు కొల్లాపూర్‌లో ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. బుధవారం ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరగా, పలుచోట్ల 80 శాతానికి పైగా రికార్డు స్థాయి పోలింగ్ నమోదైంది. అభ్యర్థుల గెలుపోటములపై సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా.. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 75 శాతం పురపాలికలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేవలం గంటల వ్యవధిలో జరిగిన ఈ భారీ పోలింగ్ సరళి ఎవరిని విజేతగా నిలుపుతుందోనన్న ఉత్కంఠకు ఎల్లుండి (13న) జరిగే కౌంటింగ్‌తో తెరపడనుంది.

– అక్షరదర్బార్, వరంగల్



# ఓటరు జై కొట్టె..

## పోలింగ్ ప్రశాంతం

- ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ పోటెత్తిన ఓటర్లు
- ఓటు హక్కు కోసం ఉత్సాహం
- భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు
- కౌంటింగ్ కేంద్రాలకు చేరుకున్న బ్యాలెట్ బాక్స్ లు
- ఎల్లుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- బ్యాలెట్ బాక్స్ లో అభ్యర్థుల భవితవ్యం
- గెలుపు ఓటమిలపై సర్వత్రా ఉత్కంఠ

02



చైతన్యం కల్పించేందుకు

## ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- ఓటు హక్కు వినియోగం..
- పర్యావరణ పరిరక్షణకు సంకల్పం
- ప్రజాస్వామ్య పండుగకు పచ్చని అలంకారం

02



## మూసీ పునరుజ్జీవానికి 'సర్కార్' గ్రీన్ సిగ్నల్

భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల!

05

## పోలింగ్ సరళి పరిశీలించిన కలెక్టర్

స్ట్రాంగ్ రూమ్ లకు చేరిన బ్యాలెట్ బాక్కులు

03



# పోలింగ్ ప్రశాంతం



- ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ పోటెత్తిన ఓటర్లు
- భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు
- కౌంటింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లు
- ఎల్లుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- బ్యాలెట్ బాక్స్ లో అభ్యర్థుల భవితవ్యం
- గెలుపు ఓటమిలపై సర్వత్రా ఉత్కంఠ

**అక్షరదర్బార్, వరంగల్ :**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉమ్మడి వరంగల్ లో ప్రశాంతంగా ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు వరకు కొనసాగింది. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో భారీగా పోలింగ్ నమోదైంది. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉమ్మడి వరంగల్ లో 12 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. జనగామ, స్టేషన్ గణపురం, వర్ధన్నపేట, తొర్రూరు, డోర్నకల్, మహబూబాబాద్, కేసముద్రం, నర్సంపేట, ములుగు, భూపాలపల్లి, పరకాల మున్సిపాలిటీల పరిధిలోని 260 వార్డుల్లో 1073 మంది అభ్యర్థులు పోటీ చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల అధికారులు సిబ్బంది మంగళవారం సాయంత్రం ఆయా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారు బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది ఆరంభం నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు పోటెత్తారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రతి పోలింగ్ కేంద్రంలో బారులు తీరారు. పోలింగ్ ముగిసిన సాయంత్రం 5 గంటల వరకు కూడా ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లు నిలబడటం కనబడింది. చెదురు ముదురు ఘటనలు మినహా ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.

### - ఎక్కడెంత శాతం

ప్రతి మున్సిపాలిటీలో కూడా పోలింగ్ భారీగా నమోదైంది. వరంగల్ జిల్లాలో నర్సంపేట మున్సిపాలిటీలో 85.21, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 86.23, జనగామలో 79.06, స్టేషన్ గణపురంలో 84.47, పరకాలలో 80.16, ములుగులో 80. 41, మహబూబాబాద్ లో 75.60, తొర్రూర్ లో 77.99, మరిపెడలో 85.36, డోర్నకల్ లో 81.88, కేసముద్రంలో 78.90 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాలోని మున్సిపాలిటీల్లో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తును పరిశీలించారు.

### - స్ట్రాంగ్ రూములకు

పోలింగ్ ముగియగానే సాయంత్రం ఐదు గంటల తర్వాత ఆయా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల నుంచి అధికారులు సిబ్బంది బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఈనెల 13న మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద అధికార యంత్రాంగం స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేసింది. బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ ల్లో ఉండటం వల్ల సర్వత్రా కౌంటింగ్ పై ఉత్కంఠ చోటుచేసుకుంది.





## చైతన్యం కల్పించేందుకు
# ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఓటు హక్కు వినియోగం... పర్యావరణ పరిరక్షణకు సంకల్పం
- ప్రజాస్వామ్య పండుగకు పచ్చని అలంకారం

అక్షరదర్బార్, వరంగల్: మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచడం తో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణ హిత పోలింగ్ స్టేషన్లను బుధవారం వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాలలో కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్




విధానం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ అంశాలతో ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రీసైక్లింగ్ అంశంతో రూపొందించిన ప్రత్యేక స్టేషన్‌లో అవగాహన బోర్డులు, సందేశాలు ఓటర్లను ఆలోచింపజేశాయి. ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రజాస్వామ్య క్షణాలను స్మరించుకున్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరికి కలెక్టర్ పెన్‌తో పాటు "ఓటు" రిస్ట్ బ్యాండ్ అందించడం విశేషంగా నిలిచింది.
నర్సంపేట పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరిత పోలింగ్ స్టేషన్, బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిత్యావసర వస్తువుల తయారీ ప్రదర్శనలు ఏర్పాటు చేసి, పునర్వినియోగ ప్రాధాన్యతను చాటి చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని వివరించే సందేశాలు ప్రజల్లో చైతన్యం రేకెత్తించాయి. ఈ ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను మరింత ఆహ్లాదకరంగా, బాధ్యతాయుతంగా మార్చడమే కాకుండా పోలింగ్ శాతాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. "ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తు పట్ల మన బాధ్యత కూడా" అని ఆమె అన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వల్ల వోటింగ్ శాతం పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# నకిలీ కేటుగాళ్లపై దాడులు

- గోల్డ్ మెడల్ వైర్ల పేరిట నకిలీ దందా
- రూ.3.59 లక్షల విలువైన నకిలీ వైర్లు సీజ్



అక్షరదర్బార్, హనుమకొండ : ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల పేర్లను వాడుకుంటూ సామాన్య ప్రజలను నిలువునా ముంచుతున్న నకిలీ కేటుగాళ్లపై వరంగల్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. భవన నిర్మాణ రంగంలో నాణ్యమైన వైర్లుగా పేరున్న 'గోల్డ్ మెడల్' బ్రాండ్ ముసుగులో జరుగుతున్న భారీ నకిలీ వైర్ల వ్యాపారాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం రట్టు చేశారు. హన్మకొండ పెగడపల్లి డబ్బాల సమీపంలోని 'అర్భుధ ఎలక్ట్రికల్స్, సానిటరీ' దుకాణంలో నకిలీ వైర్లు విక్రయిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్ ఫోర్స్, హన్మకొండ పోలీసులు సంయుక్తంగా సదరు షాపుపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.3.59లక్షల విలువైన నకిలీ ఎలక్ట్రికల్ వైర్లను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు.

### - దురాశే కొంపముంచింది..

దుకాణ యజమాని కంతి లాల్ (33)ను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. మార్కెట్లో గోల్డ్ మెడల్ కంపెనీ వైర్లకు ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని, ఎక్కువ లాభాలు గడించాలనే దురాశతో నకిలీ వైర్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వినియోగదారులకు అసలు వస్తువులుగా నమ్మించి విక్రయిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. తదుపరి విచారణ నిమిత్తం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న సొత్తును హన్మకొండ పోలీసులకు అప్పగించారు. చాకచక్యంగా వ్యవహరించి నకిలీ దందాను ఛేదించిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ రాజు, ఎస్ఐ భాను ప్రకాశ్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ప్రత్యేకంగా అభినందించారు.

# పరకాలలో ప్రశాంతంగా పోలింగ్..

- 80.16 శాతం ఓటింగ్ నమోదు
- 21,469 పోల్ అయిన ఓట్లు.
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, అడిషనల్ కలెక్టర్





అక్షరదర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలో 22 వార్డులకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలోని 44 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ నిర్వహించగా మొత్తం 80.16 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 26,784 మంది ఓటర్లు ఉండగా 21,469 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల వరకు 2,589 మంది (9.67%), 11 గంటల వరకు 5,904 మంది (22.04%), మధ్యాహ్నం 1 గంటకు 14,333 మంది (53.51%), మధ్యాహ్నం 3 గంటలకు 18,789 మంది (70.15%), సాయంత్రం 5 గంటలకు 21,469 మంది ఓటు వేయడంతో 80.16 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులను సమస్యాత్మకంగా గుర్తించి, వాటి పరిధిలో ఉన్న 26 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మైక్రో అబ్జర్వర్లను నియమించి, అన్ని కేంద్రాల్లో వంద శాతం వెబ్‌కాస్టింగ్ నిర్వహించామని వెల్లడించారు. సమస్యాత్మక కేంద్రాల్లో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించినట్లు చెప్పారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

జిల్లా ఎన్నికల అధికారి స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి పరకాలలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వెలమవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజిపేట ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 11, 12 పోలింగ్ కేంద్రాలను కూడా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసీల్దార్ విజయలక్ష్మి , ఎంపిడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలకుల తనిఖీ

జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## స్ట్రాంగ్ రూంకు బ్యాలెట్ బాక్సుల తరలింపు

పోలింగ్ ముగిసిన అనంతరం 44 పోలింగ్ కేంద్రాలకు చెందిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని పరకాల గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు పటిష్ఠ పోలీస్ భద్రత మధ్య తరలించారు. ఈనెల 13న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

# నర్సంపేటలో 85.21 శాతం పోలింగ్


- మొత్తం ఓటర్లు 40960
- పోలైన ఓట్లు 34908
- మొత్తం పోలింగ్ శాతం 85.21






అక్షరదర్బార్, నర్సంపేట: మున్సిపాలిటీలో 30 వార్డులకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలోని 30 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ నిర్వహించగా మొత్తం 85.21 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం మంది 40960 ఓటర్లు ఉండగా 34908 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కు బ్యాలెట్ బాక్సుల ను తర తరలించారు..

# సునీల్ కు ఉత్తమ ఫీల్డ్ ఫెసిలిటేటర్ అవార్డు



అక్షర దర్బార్, శాయంపేట: డబ్ల్యూడబ్ల్యూఎఫ్–బీసీఐ ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వరంగల్ పరిధిలో శాయంపేట క్లస్టర్‌లో పనిచేస్తున్న పోతు సునీల్ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ఫీల్డ్ ఫెసిలిటేటర్ అవార్డు పొందారు. మహిళా సాధికారత కోసం చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటర్ కాటన్ ఇనిషియేటివ్‌కు చెందిన 13 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాయొద్దు



అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తోందని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి విమర్శించారు. కొత్త లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులకు నష్టం జరుగుతుందని, పని గంటలు పెంచి కనీస వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త కార్మిక సర్వత్రిక సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.



# ‘ఉపాధి’ పనులను ప్రారంభం

అక్షర దర్బర్ శాయంపేట :శాయంపేట మండల పత్తిపాక గ్రామంలో చిర్రకుంట వద్ద బుధవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ గజ్జి ఐలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుడుం రాజు పంచాయతీ కార్యదర్శి కొర్రె రాజారాం,టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్,పీల్డ్ అసిస్టెంట్ పెండేల కుమారస్వామి, సీనియర్ మేట్ పోతుగంటి సాంబరాజు వార్డు మెంబర్లు కందగట్ల ప్రవీణ్ కుమార్,నాలికే వీర ప్రతాప్,పోతుగంటి సారయ్య, కోడిమాల మహేందర్,గజ్జి రమేష్,గడ్డమీది కరుణాకర్, ఐరబోయిన రాజు,తుడుం స్రవంతి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మానుకోటలో ముగిసిన మున్సిపల్ పోరు..







- జిల్లా వ్యాప్తంగా 78.90 శాతం పోలింగ్
- పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్ లెనిన్
- ఉత్సాహంగా ఓటు వేసిన యువత, వృద్ధులు
- అత్యధికంగా కేసముద్రంలో 86.14 శాతం ఓటింగ్ నమోదు

అక్షర దర్బార్ , మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి ఓటర్లు ఉత్సాహంగా తరలిరావడంతో జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో ఓటింగ్ నమోదైంది. ఎన్నికల అధికారులు విడుదల చేసిన తుది గణాంకాల ప్రకారం జిల్లా సగటు పోలింగ్ 78.90 శాతంగా నమోదైంది.

## మున్సిపాలిటీల వారీగా తుది పోలింగ్ వివరాలు:

**కేసముద్రం:** అత్యధికంగా 86.14 శాతం పోలింగ్ నమోదు చేసి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచింది.
**మరిపెడ:** 85.36 శాతం ఓటింగ్‌తో రెండో స్థానంలో నిలిచింది.
**డోర్నకల్:** 81.88 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
**తొర్రూర్:** ఇక్కడ 77.99 శాతం పోలింగ్ నమోదైంది.
**మహబూబాబాద్:** 75.60 శాతం ఓటింగ్ నమోదైంది.

## ఓటు వేసి ఆదర్శంగా నిలిచిన అధికారులు

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని గుమ్మడూరు 13వ వార్డులో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో 19వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

## యువతలో జోష్.. పరిశీలకుల తనిఖీ

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా మొదటిసారి ఓటు హక్కు పొందిన యువతీ యువకులు అత్యంత ఉత్సాహంగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్, వ్యయ పరిశీలకులు జి. శ్రీనివాస్ జిల్లాలో పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు జారీ చేస్తూ, ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

www.aksharadarbar.com
అక్షర దర్బార్
Voice of the people



# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**– ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్**

అక్షర దర్బార్, ఇనుగుర్తి: గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఇనుగుర్తి సర్పంచ్ తమ్మ డపల్లి కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో ఏఎల్ఎంఎస్సీ కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం కౌకొండ గ్రామంలోని 1, 4 అంగన్వాడీ కేంద్రాల్లో నూతనంగా ఏఎల్ఎంఎస్సీ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత చైర్మన్‌గా, మొత్తం 11 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూప ర్వైజర్ హేమలత పాల్గొని అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడేలా కమిటీ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూనాంబ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



# పాఠశాలను తనిఖీ చేసిన వీఆర్కేపురం సర్పంచ్

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: వీఆర్కేపురం గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ రమ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన ఆహారం అందించాలని ప్రధానోపా ధ్యాయుడు సురేష్‌కు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ సరళిని పరిశీలించిన డా. సిరంగి సంతోష్ కుమార్



మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్ కే. శివకుమార్ నాయుడు



గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

- ములుగులో ప్రశాంతంగా ఎన్నికలు
- స్ట్రాంగ్ రూంలకు కట్టుదిట్టమైన భద్రత

అక్షర దర్బార్, ములుగు: ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ పర్యవేక్షణలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షిం చారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు ఆర్మ్డ్ ఎస్కార్ట్ బలగాలు నియమించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటల పహారా ఏర్పాటు చేశారు. సమగ్ర భద్రతా చర్యలతో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి.

## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళి పరిశీలన

ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ములుగు మున్సిపా లిటీకి తొలిసారి ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలింగ్ సమర్థవంతంగా సాగాలని సిబ్బందికి సూచించారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు, ఈడీఎం దేవేందర్ పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన డా. సిరంగి సంతోష్ కుమార్

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీజేపీ పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డా. సిరంగి సంతోష్ కుమార్ మంగళవారం పట్టణంలోని పలు వార్డుల పోలింగ్ కేంద్రాలను సంద ర్శించారు. పోలింగ్ బూతుల్లో ఓటింగ్ ప్రక్రియ కొనసా గుతున్న తీరును పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న బీజేపీ ఏజెంట్లతో మాట్లాడి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు.



ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర్ టీఎస్



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ములుగు జిల్లా ఎస్పీ

## హరిత పోలింగ్ కేంద్రాలతో చైతన్యం

**– కలెక్టర్ డా. సత్య శారద**

అక్షర దర్బార్, నర్సంపేట: మున్సిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్య పచ్చని పండుగగా నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రత్యేక హరిత పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్, శానిటేషన్, పర్యావరణ అవగాహన కార్యక్రమాలతో పోలింగ్ కేంద్రాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఓటర్లకు పెన్, 'ఓటు' రిస్ట్‌బ్యాండ్ పంపిణీ చేశారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాదని కలెక్టర్ పేర్కొన్నారు.

## మోడల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

అక్షర దర్బార్, నర్సంపేట: మున్సిపల్ ఎన్నికల నిర్వహ ణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ కే. శివకుమార్ నాయుడు నర్సంపేటలో ఏర్పాటు చేసిన పర్యావరణ హిత మోడల్ పోలింగ్ స్టేషన్, గ్రీన్ పోలింగ్ స్టేషన్లను బుధవారం సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా చర్యలను పరి శీలించారు. గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లో చేపట్టిన పర్యావర ణహిత చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జీఎం ఇండస్ట్రియల్ నర సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు

అక్షర దర్బార్, పరకాల: ఈ నెల 15న జరిగే మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని పెద్దకొడపాక గ్రామంలోని పురాతన శివాలయం కోనేరు, పరిసర ప్రాంతాల్లో శుక్రవారం శ్రమదానం నిర్వహించారు. భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణం, కోనేరు ప్రాంతాలను శుభ్రపరి చారు. వేడుకలను విజయవంతంగా నిర్వహిం చేందుకు గ్రామ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంద దీనా ప్రభాకర్, ఉపసర్పంచ్ పైండ్ల సునీత చంద్రమౌళి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

**– ఏపీఎం రమాదేవి**

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మహిళా స్వయం సహాయక సంఘాలకు మూడు దశల్లో వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు ఏపీఎం రమాదేవి తెలిపారు.మొదటి విడత (డిసెంబర్ 2023 – మార్చి 2024): 590 సంఘాలకు రూ.44,71,397. రెండో విడత (2024–25): 657 సంఘాలకు రూ.1,06,97,294. మూడో విడత (ఏప్రిల్ – జూలై 2025): 479 సంఘాలకు సుమారు రూ.37 లక్షలు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.



# పరకాలలో మెడికల్ క్యాంపుల తనిఖీ

**సాధారణ ప్రసవాల శాతం పెంచాలి – డీఎంహెచ్ ఓ**

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డా. ఏ. అప్పయ్య పరకాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను పరిశీలించారు. నవంబర్ నుండి జనవరి వరకు 81 ప్రసవాలు జరగగా, అందులో 11 సాధారణ, 70 సిజేరి యన్ ప్రసవాలు నమోదయ్యాయని గుర్తించారు. సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు వైద్యులు ప్రత్యేక చర్యలు తీసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. బాలకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ప్రశాంతంగా
# పోలింగ్ ప్రక్రియ

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



అక్షర దర్బార్, భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జడ్పీ ఉన్నత పాఠశాల, హనుమాన్ నగర్‌లోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి  సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 52,726 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 26,786 మంది పురుషులు, 25,936 మంది మహిళలు, ఇతరులు 4 మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 30 వార్డులకు 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 104 మంది ప్రెసైడింగ్ అధికారులు, 104 మంది అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు, 312 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించి వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. 86 పోలింగ్ కేంద్రాల్లో 149 వెబ్‌కాస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,  ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు,  ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పునరుజ్జీవానికి
# 'సర్కార్' గ్రీన్ సిగ్నల్

### భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల!



అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో కీలక అడుగు పడింది. నదీ పరివాహక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అధికారికంగా భూసేకరణ ప్రక్రియను ప్రారంభించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది.

### తొలి విడతగా 50 ఎకరాలు..

ఈ ప్రాజెక్టులో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని గోల్కొండ, గండిపేట మండలాల పరిధిలో సుమారు 50 ఎకరాలకు పైగా భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను అధికారులు ప్రకటించారు. భూములను కోల్పోతున్న యజమానులకు ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం చెల్లించనున్నారు. ఈ భూసేకరణపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా సమర్పించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

### మూడు జిల్లాల పరిధిలో పనులు..

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లోని 14 మండలాలు, 46 గ్రామాల పరిధిలో 55 కి.మీ మేర ఈ పనులు జరగనున్నాయి. మూసీ నది శుద్ధీకరణతో పాటు, ఇరువైపులా పర్యాటక కేంద్రాలు, ఉద్యానవనాలు, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. భూసేకరణ వేగవంతం కావడంతో త్వరలోనే క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.



# కలెక్టర్ కు ఆహ్వానపత్రిక

అక్షరదర్బార్, కాళేశ్వరం : శ్రీ కాళేశ్వరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు బుధవారం ఆలయ ఈఓ, పూజారి ఆహ్వానపత్రికను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, అర్చకులు కలెక్టర్ కు మహాశివరాత్రి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించి, ఈ నెల 15 తేదీన నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, జాగరణ, రథోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరారు.  భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి అంశాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, పూజారి పాల్గొన్నారు.

# రాధ టీఎంటి స్టీల్ సేవలకు సన్మానం

అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి :శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర–2026 సందర్భంగా రాధ టిఎంటి స్టీల్ కంపెనీ చైర్మన్ సునీల్ సరాఫ్ ,సుమన్ సారఫ్, ఎమ్డి అక్షతు సరాఫ్ ఆదేశాల మేరకు కంపెనీ ప్రతినిధులు 9 రోజుల పాటు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరంగా లక్షలాది మంది భక్తులకు రాధ టిఎంటి రైనో 600 + గంగిశెట్టి సత్యనారాయణ సిమెంట్ మర్చంట్ ములుగు ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గాను మంగళవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వేదికలో ములుగు జిల్లా ఎస్పి, డిఎస్పి,జిల్లా పోలీస్ అధికారులు రాధ టిఎంటి సంస్థ సేల్స్ ఎగ్జిక్యూటివ్ అఫిసర్ మోదుగు వెంకటేష్ ను ఘనంగా సత్కరించి అభినందనలు అభినందనలు తెలిపారు.మహాజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తాగునీటి కొరత లేకుండా రాధ టిఎంటి సంస్థ బాధ్యతాయుతంగా చేపట్టిన సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పి, డిఎస్పి,జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారు.సామాజిక సేవలో భాగంగా రాధ టిఎంటి సంస్థ అందిస్తున్న సహకారం ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాధ టిఎంటి ప్రతినిధులు తమ సేవలను గుర్తించి సన్మానం చేసిన ములుగు జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా భక్తుల సేవలో ముందుండి పనిచేస్తామని వారు తెలిపారు.వారి యొక్క రాధ టీఎంటి రైనో 600 + స్టీల్ దేశ వ్యాప్తంగా వినియోగిస్తున్నారని సమ్మక్క, సారాలమ్మ వనదేవతల ఆశీస్సులు ఎల్లవేళలా కంపెనీ కి ఉండాలని,అలాగే రాధ టీఎంటి రైనో 600+ స్టీల్ ను ప్రజలు మరింత ఆదరించాలని కోరుకున్నారు.





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డీఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, శాయంపేట:హనుమకొండ జిల్లా డీఎంహెచ్‌వో డా. ఏ. అప్పయ్య శాయంపేట మండలంలోని నేరేడుపల్లి, ప్రగతి సింగారం ఆరోగ్య కేంద్రాలు మరియు శాయంపేట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా–శిశు సంక్షేమ రికార్డులు, టీకాల నిర్వహణ, ప్రసవాలు మరియు గర్భస్రావాల వివరాలను పరిశీలించారు.2025లో 12 వారాల లోపు గర్భస్రావాల నమోదును విశ్లేషించాలని, తగ్గుతున్న అమ్మాయిల జననాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య శిబిరాలు తప్పనిసరిగా నిర్వహించి రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తులకు ఆర్టీసీ
# శివరాత్రి కానుక..

### 43 శైవక్షేత్రాలకు 2,243 ప్రత్యేక బస్సులు

అక్షర దర్బార్,  ప్రధాన ప్రతినిధి :  మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివయ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం టీజీఎస్‌ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 43 ప్రముఖ శైవక్షేత్రాలకు మొత్తం 2,243 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 15న మహా శివరాత్రి ఉన్న నేపథ్యంలో, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని సంస్థ వెల్లడించింది. ప్రధానంగా భక్తులు ఎక్కువగా సందర్శించే శ్రీశైలానికి 781 బస్సులు, వేములవాడకు 416, ఏడుపాయల క్షేత్రానికి 249 బస్సులను కేటాయించారు. వీటితో పాటు కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 బస్సులను నడపనుండగా, కొమురవెల్లి, ఆలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప వంటి ఇతర ఆలయాల కోసం మరో 273 ప్రత్యేక సర్వీసులను సిద్ధం చేశారు. హైదరాబాద్ నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ వంటి ప్రధాన కేంద్రాల నుండి శ్రీశైల పుణ్యక్షేత్రానికి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. శివరాత్రి ఏర్పాట్లపై ఆర్టీసీ వీసీ & ఎండీ వై. నాగిరెడ్డి ఇప్పటికే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 208 బస్సులను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో భక్తుల రద్దీ పెరిగితే దానికి అనుగుణంగా మరిన్ని బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915